జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

గురువారం | 23 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతో అప్రమత్తంగా ఉండాలి



### సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం
### పోలీస్ కమిషనర్ ఐపీఎస్ ఎం. శ్రీనివాస్

బెల్లంపల్లి, జనవరి 22 (ప్రజాజ్యోతి)

మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఒక ప్రకటనలో సూచించారు. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను

మిగతా 2 లో...




## గిరిజన సహకార సంస్థలో...
# కొనుగోల్‌మాల్...

2 లో..

- ఎమ్మార్పీ ధర రూ. 50.20 పైసలు
- రూ. 58.50 పై లకు సరఫరాకు వేలం
- ఓ ఉన్నతాధికారి నిర్వాకం
- ఆదిలాబాద్ బ్రాంచ్ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలకు ఎమ్మార్పీ ధర రూ. 50.20 పై కి సరఫరా
- ఆసిఫాబాద్ బ్రాంచ్లో రూ. 58.50 పై ల చొప్పున సరఫరా
- ఇచ్చోడ, ఉట్నూర్ బ్రాంచ్ లలో రూ. 56.50 పై లకు సరఫరా
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకే గుత్తేదారు
- సరఫరా ధర లో వ్యత్యాసం
- కమీషన్ లకు కక్కుర్తి... ప్రభుత్వ ఆదాయానికి గండి
- అధికారులు, గుత్తేదారు కుమ్మక్కు...
- గుట్టుచప్పుడు కాకుండా దందా

అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న గిరిజనులకు అండగా ఉండాల్సిన గిరిజన సహకార సంస్థలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతూనే ఉన్నాయి. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, అ సమర్థత వల్ల సంస్థలో పని చేసే అధికారులు, ఉద్యోగులు అందిన కాడికి దండుకుంటూనే ఉన్నారు. ఇటీవలే ఆసిఫాబాద్ జిల్లాలో ఆశ్రమ పాఠశాలలకు చెందిన సరుకులను అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తుండగా పట్టుబడిన సంఘటన మరువక ముందే మరో సంచలనమైన అవినీతి కుంభకోణం వెలుగులోకి వచ్చింది. బ్లాక్ మార్కెట్ కు తరలిస్తుండగా పట్టుబడిన సరుకులను కూడా గిరిజన సహకార సంస్థవి కావని, అవి ఆశ్రమ పాఠశాలలకు చెందినవి కావు అని, కాలం, గడువు మీరిన సరుకులని ఇలా బుకాయించే యత్నం చేసినప్పటికీ ఉన్నతాధికారు లపై కొందరు ప్రజా ప్రతినిధులు పట్టుబట్టి ఒత్తిడి తేవడం వల్ల ఎట్ట కేలకు ఆ సరుకులపై విచారణ జరిపి ఆశ్రమ పాఠశాలలకు చెందిన సరుకులేనని తేలడంతో ఆ సంస్థకు చెందిన ఒక అధికారిపై సస్పెన్షన్ వేటు వేశారు. మరో ఉద్యోగికి షోకాజ్ నో టీసులు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఆ సంస్థలో మరో అంతర్గత అవినీతి బాగోతం రాజ్యమేలుతోంది. సరుకులను సరఫరా చేసే గుత్తేదారు, అధికారులు కుమ్మకై ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయాల్సిన సరుకుల మాటున పెద్ద ఎత్తున దండుకుంటున్నారు.

◆ ఆదిలాబాద్ బ్యూరో, ప్రజాజ్యోతి



## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
# ఆందోళన వద్దు

అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు

అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు వార్డు, గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ, వార్డు సభలలో దరఖాస్తు చేసుకోలేనివారు ప్రజాపాలన మీ సేవలో దరఖాస్తులు చేసుకోవచ్చు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజాజ్యోతి)

రెండవ రోజూ బేల మండలం డోప్టాల్, భవానీ గూడ, పట్టణంలోని వార్డు నెంబర్ 40 సరస్వతి నగర్ జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల బాలికలులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ, వార్డు సభలలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొని, దరఖాస్తుల స్వీకరణ కొరకు ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ ను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా వార్డులలో మొదటి రోజూ 13, రెండవ రోజు 17 మొత్తం 49 వార్డులకు గాను 30 వార్డులలో ప్రజాపాలన సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీక రించడం

మిగతా 2 లో...

## అర్హులైన ప్రతి ఒక్కరికి...
# పథకాల్లో న్యాయం

### బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్



బెల్లంపల్లి, జనవరి 22 (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ ,అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని సదుద్దేశంతో బుధవారం రోజున తాండూర్ మండలం పరిధిలోని తాండూర్ , అచలాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు అధికారుల వద్ద ఉన్న జాబితా లో పేరులేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి

మిగతా 2 లో...

# పత్రికలు ప్రజల పక్షాన ఉండాలి

పత్రికా స్వాతంత్రాన్ని రాజ్యాంగ పుటలలో బంధించవద్దు

సమాజానికి జర్నలిస్టు డాక్టర్

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి




రామకృష్ణాపూర్, జనవరి 22 (ప్రజాజ్యోతి):

పత్రికలు ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా వారధిగా పని చేయాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో గల నార్త్ ఇన్ హోటల్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ.జె.యు) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్యం – మీడియా బాధ్యత పై నిర్వహించిన సెమినార్ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు నగునూరి శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు డేగ సత్యం,

మిగతా 2 లో...

# నేడు అదిలాబాదు జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ రాక

### ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ర్యాలీ, బహిరంగ సభ

### ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయండి

### జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 22 (ప్రజాజ్యోతి)*




హైదరాబాదులో జరిగే వెయ్యి తలలు లక్ష డప్పులు సభను విజయవంతం చేయడం కోసం ఆదిలాబాద్ లో నేడు జరిగే స న్నాహక సమావేశానికి వ్యవ స్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదిలాబాద్ కు రాను న్నట్లు ఎమ్మార్పీ ఎస్ జిల్లా అ ధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ తెలిపారు. బుధవారం స్థానికం గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ నేడు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హం నుండి, ఉదయం 10 గం టలకు ర్యాలీ ప్రారంభమై, నే తాజీ చౌక్, వినాయక్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, కలెక్టర్ చౌక్, బా బు జగ్జీవన్ రావ్ చౌరస్తా మీ దుగా ఎస్ టి యు భవన్ వరకు సాగుతుందని, అనంత రం ఎస్ టి యు భవన్ లో సమావేశం ఉంటుం దని వివ రించారు. ఈ ర్యాలీలో మాది గ జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నా రు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎ మ్మార్పీఎస్ అను బంధ సంఘా ల నాయకులు, కార్యక ర్తలు మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు, వర్గీకరణకు సంఘీభా వంగా నిలుస్తున్న ప్రజాస్వామి కవాదులు, అలాగే మాదిగ వా డల్లో ఇళ్లకు తాళాలు వేసి, సం కల డప్పు వేసుకొని అది లా బాదు గడ్డమీద మాదిగ ఉప కులాల ఐక్యత శక్తిని చాటి వర్గీ కరణ వ్యతిరేక స్వార్ధపరుల గుండెలు అదిరేలా ప్రతి ఒక్క రు డప్పు , నల్ల ,కండువా జెం డాలతో సమయపాలన పాటి స్తూ వేలాదిగా తరలివచ్చి అధి నేతకు ఘన స్వాగతం పలుకు తూ ర్యాలీని, సభను విజయ వంతం చేయాల్సిందిగా ఎమ్మా ర్పీఎస్ అదిలాబాద్ జిల్లా కమి టీ తరఫున ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ తో పా టు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్ మా దిగ, గణేష్ మాదిగ టౌన్ నా యకులు ఆరే పల్లి రాజేష్ మా దిగ, రోడ్ల గంగన్న మాదిగ శ్రీని వాస్ మాదిగ, తదితరులు పా ల్గొన్నారు.

## గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి



*బోథ్, జనవరి 22 (ప్రజా జ్యోతి)*

బోథ్ మండలంలోని సాకేర గ్రామపంచాయతీ పరిధిలోని సూర్యనగర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు సూర్య నగర్ వాసులు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనగర్ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీ గా ఏర్పాటు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధారావత్ గుండేరావ్, జాదవ్ గోపాల్, ధారావత్ రమేష్, జాదవ్ గోపిచంద్ , వీరితోపాటు సోనాల బిఆర్ఎస్ నాయకులు నరేందర్, సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు




*నిర్మల్ టౌన్ జనవరి,22(ప్రజాజ్యోతి)*

ఆపరేషన్ స్మైల్ లో భాగంగా నిర్మల్ రూరల్ మండలంలోని సిద్ధలకుంట గ్రామంలో అధికారులు పర్యటించి బాలుడిని రెస్క్యూ చేశారు. బడి ఈడు పిల్లల్ని పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని బాలల సంరక్షణ సమితి సభ్యులు చైర్మన్ ఎండి. వహీద్ అన్నారు. మేకల కాపరిగా బాలుడని పనికి పెట్టుకున్న యజమాని నల్లోల్ల నిఖిల్ పై లేబర్ ఆఫీసర్ చర్య తీసుకున్నారు. అనంతరం బాలుడిని బాలల సంక్షేమ సమితి ముందు హాజరుపరిచారు. బాలుడికి కౌన్సెలింగ్ నిర్వహించి బాలల సంరక్షణ సమితి ఆదేశాల మేరకు బాలుడిని పాఠశాలలో చేర్పించే ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు జన్ను అనిల్, సైమన్ సుందర్ , సల్ల శ్రీలత, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి దేవి మురళి, ఒస శ్రీనివాస్, లక్ష్మణ్, నరేందర్ ,కరుణశ్రీ ,టౌన్ ఎస్ఐ సాదిక్ హుస్సేన్, జమీర్, వజ్రమ్మ నరేష్ ,లేబర్ డిపార్ట్మెంట్ మహేష్ విజన్ ఎన్జీవో హారిక పాల్గొన్నారు

## 24 న ఆదిలాబాద్ కు రైతు ఆత్మహత్యల అధ్యాయన కమిటీ

### ఉమ్మడి జిల్లాలో పర్యటన మాజీ మంత్రి జోగు రామన్న





*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 22, (ప్రజా జ్యోతి)*

రైతు ఆత్మహత్యల అధ్యాయ న కమిటీ ఈనెల 24 న ఆదిలా బాద్ ఉమ్మడి జిల్లాలో తమ మొదటి పర్యటన కొనసాగించ నుందని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షత న ఏర్పడిన రైతు ఆత్మహత్యల అధ్యాయన కమిటీ 9 మంది సభ్యులతో ఆదిలాబాద్ ఉమ్మ డి జిల్లాలో పర్యటించి రైతు కుటుంబాలతో పాటు రైతుల ను రైతు సంఘం నాయకుల ను కలిసి వారితో సమీక్షించి రైతు సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ సమక్షంలో కాం గ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచ డం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తె లంగాణ రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెంచి రైతులపై రైతు మద్దతు దారులపై అక్రమ కేసులు పెట్టా లని ఆలోచన తప్ప రైతు సంక్షే మంపై దృష్టి సారించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వం చేందుకే రైతు ఆత్మహత్యల అ ధ్యాయన కమిటీ రైతులకు మ ద్దతుగా వారికి అండగా ఉం డేందుకు నెల రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో పర్యటనలు చేయనుందని అందులో భాగంగా మొదటి పర్యటన ఉమ్మడి ఆదిలాబాద్ నుండి ప్రారంభం కానుందని తెలిపా రు.

## ఇందిరమ్మ గృహాల, కొత్త రేషన్ కార్డులకై వార్డులలో సభలు

*నిర్మల్ టౌన్ జనవరి,22(ప్రజాజ్యోతి)*

నిర్మల్ పట్టణంలోని ఆయవార్డులలో ఇందిరమ్మ గృహాలు కొత్త రేషన్ కార్డులపై స్థానిక భాగులవాడలో గురువారం రోజు మున్సిపల్ అధికారులు ,రెవెన్యూ అధికారులతో కలిసి వార్డు సభ నిర్వహించారు. కొత్త రేషన్ల కోసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవాలని, ప్రజలకు సూచించారు. దరఖాస్తులు చేసుకున్న వారి స్వీకరించి, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాగులవాడ కౌన్సిలర్ ఎస్పీ రాజు. మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం

### యువత క్రీడలతో పాటు చదువులోను రాణించాలి

### పరీక్షల సమయం కాబట్టి వెంటనే తక్కువ సమయంలో కబడ్డీ టోర్నమెంట్ ముగిసేలా చూడాలి



*నార్నూర్ జనవరి 22(ప్రజా జ్యోతి )*

నార్నూర్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ ఖామాదేవ్ జాతర సందర్భంగా దివ్య శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ రాథోడ ఉత్తం జేఏసీ రాథోడ్ శ్రీనివాస్ గంగాపూర్ జాదవ్ శ్రీనివాస్ PRTU కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పూజ చేసి, క్రీడా కారులను పరిచయం చేసి టోర్నమెంట్టు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యువకుల లో దాగి ఉన్న నైపుణ్యాన్ని క్రీడ పోటీల ద్వారా వెలికి తీయాలి అన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి దాకా వెళ్లాలని ఆకాంక్షించారు. క్రీడల స్ఫూర్తితో ద్వారా ఉన్నత స్థాయికి వెళ్లాలన్నారు. యువకులు చెడు వ్యాసాలకు దూరం ఉండి క్రీడా లో రాణించాలన్నారు. క్రీడాలతో మానసి కొల్లాసం లభిస్తాదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు చూసుకోవాలన్నారు. ఇంటర్ పదవ తరగతి పరీక్షల సమయం కాబట్టి చదువుకునే యువకులు చదువుపై దృష్టి సారిస్తూ తక్కువ సమయంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ ని ముగించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్రం నాగు గంగాపూర్ సర్పంచ్ రుపుదేవ్ దాదా తొడసం నాగొరావు జాతర కమిటీ చైర్మన్ రాథోడ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతిని మోసం చేసిన కేసులో ఒకరి రిమాండ్

### –నలుగురి పై కేసు నమోదు

### –బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్ కుమార్

*బోథ్, జనవరి 22 (ప్రజా జ్యోతి)*

బోథ్, మండల కేంద్రానికి చెందిన మల్లెపూల వంశీ కుమార్ అనే యువకుడు ఓ యువతికి పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి కొన్నేళ్లుగా పెళ్లి చేసుకోకుండా మోసం చేసిన నిందితుడిని రిమాండ్ తరలించినట్లు ఎస్సై ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.బోథ్ మండల కేంద్రానికి చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన కేసులో ఇదే గ్రామానికి చెందిన మల్లెపూల వంశీ కుమార్ అనే వ్యక్తిని బుధవారం 14 రోజుల రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా బాధిత యువతి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మల్లెపూల సత్యనారాయణ, మల్లెపూల భూలక్ష్మి , మల్లెపూల లింగారెడ్డి, మల్లెపూల రాములు ల పై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## ఈనెల 25న జాతీయ వర్క్ షాపులో పాల్గొననున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్

*నిర్మల్ టౌన్ జనవరి22 (ప్రజాజ్యోతి)*



ఈ నెల 25,26 నుండి కేరళ రాష్ట్రం లోనీ కొట్టాయం లో వలస కార్మికుల సమస్యల పై' జాతీయ వర్క్ షాప్' కు తెలంగాణ రాష్ట్రం నుండి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వలస కార్మికులతో ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి పరిష్కరించడానికి ఒక నీవేదిక ను ఉపయోగిస్తామని కామ్రేడ్ విలాస్ అన్నారు.

## కేరళ రాష్ట్ర స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆదిలాబాద్ ఎంపీ




ఆదిలాబాద్ బ్యూరో జనవరి 22, (ప్రజా జ్యోతి)

కేరళ రాష్ట్రం లోని సుందరమై న తిరువనంతపురం కోవలం పట్టణంలో మంగళవారం జరి గిన సామాజిక న్యాయం, సాధి కారతపై పార్లమెంటరీ స్టాండిం గ్ కమిటీ సమావేశానికి ఆదిలా బాద్ పార్లమెంటు సభ్యుడు గో డం నగేష్ హాజరయ్యారు. తి రువనంతపురం లో కీలకమైన సామాజిక సమస్య లను పరి ష్కరించడం, అట్టడుగు వర్గా లను ఉద్ధరించే వ్యూహాలను అన్వేషిం చడం పై చర్చలు కేంద్రీ కరించబడ్డాయి. ఆలోచనలు, చర్చల మార్పిడి సామాజిక సమానత్వం, సాధికారతను ని ర్ధారించడానికి సమర్థ వంతమై న విధానాలు, సహకార ప్రయ త్నాల అవసరానికి ప్రాధాన్యతను ఇచ్చారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### ఇమ్రాన్ ఉల్లా కౌన్సిలర్



నిర్మల్ అర్బన్ జనవరి 22 ( ప్రజాజ్యోతి )

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని కాంగ్రెస్ కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్ల పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వార్డ్ నెంబర్ 21లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, చేయూత పెన్షన్లకు సంబం ధించిన దరఖాస్తులను పరిశీలించారు. ఇందులో యూత్ నాయకులు, కాల నీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన గ్రామసభ లలో గందరగోళం

### అర్హత ఉన్నా తమ పేరు జాబితాలో లేదని ఆందోళన



సిరికొండ,జనవరి 22 (ప్రజాజ్యోతి)

సిరికొండ మండలం లో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలలో గందరగోళ వాతావరణం నెల కొంది. ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో పేర్లు లేవని అనేక మంది పేదలు ఆందోళన వ్య క్తం చేశారు. బుధవారం సిరి కొండ మండలం సుంకిడి గ్రామ పంచాయతీ గ్రామ సభలో అ ధికారులను గ్రామ స్తులు నిలదీ శారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గ్రామాలలో కొంత మందికి మాత్రమే మంజూరు చేశారని ఇంకా చాలామందికి అర్హులు గా ఉన్నా వారిని గు ర్తించలేరని, అన్ని పథకాలు అర్హులున్న వారి పేరు రాలేదని అధి కారులను గ్రామస్తులు నిల దీశారు. ఈ కార్యక్రమంలో మా జీ సర్పంచ్ ఓరు గంటి పెంటన్న గ్రామస్తులు డిప్యూటీ తహ సి ల్దార్, ఎస్ఐ శివరామకృష్ణ పా ల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా పై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు

### –నిధులు రాబట్టడంలో బిజెపి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు విఫలం

### –కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

బోథ్, జనవరి 22 (ప్రజాజ్యోతి)



ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంతో పాటు, నలుగురు ఎమ్మెల్యేలను ఈ పార్లమెంట్ ప్రజలు బిజెపి పార్టీకి అందించిన కేంద్ర ప్రభుత్వం ఆదిలా బాద్ జిల్లా పై చిన్న చూపు చూస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. ఈ సంద ర్భంగా బోథ్ మండల కేంద్రంలో బుధ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో పసుల చంటి మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు, పార్లమెంట్లో బిజెపి శాసనసభా పక్ష నేత, ఉపనేత, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న వెనుకబడిన జిల్లాలకు రావలసిన నిధులు తేవడంలో, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయనున్న ఆర్మూర్ ఆదిలాబాద్ రైల్వే లైన్ కి నిధుల మంజూరు విషయంలో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు న్యాయం గా రావలసిన గిరిజన యూనివర్సిటీ విషయంలో, నూతనంగా ఏర్పాటు చేయనున్న నవోదయ పాఠశాలలు, సైనిక్ పాఠశాలల ఏర్పాటులో ఈ ప్రాంత బిజెపి ప్రజా ప్రతినిధులు అల సత్వం ప్రదర్శిస్తున్నారని, విమర్శిం చారు. నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం వల్లే న్యాయంగా రావలసిన వాటికి నిధులు రాకుండా ఉన్నాయని వీటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ సమావే శాల్లో, బడ్జెట్ సమావేశాల్లో ఆదిలా బాద్ జిల్లాకి రావలసిన అన్ని రకాల నిధుల మంజూరుకు కృషి చేయాలని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకానికి అడ్డుగా ఉన్న అన్ని అటవీ అనుమతులు తేవడానికి కృషి చేయా లని, రాష్ట్ర ప్రభుత్వ తరఫున కావలసిన అన్ని రకాల అనుమతులు ఇప్పించడా నికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకత్వం సిద్ధంగా ఉందని, అవస రమైతే ఢిల్లీకి అఖిలపక్ష రాజకీయ పార్టీలను రైల్వే మంత్రి, అటవీ పర్యావ రణ, ఆర్థిక శాఖల మంత్రులను ప్రత్య క్షంగా కల్పించేందుకు కృషి చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, గడ్డల నారాయణ, తదిత రులు పాల్గొన్నారు.

## నేతకాని కులం పేరుతో దూషించిన వారిని వదిలి పెట్టం

### – తాండూర్ మండల నేతకాని కుల భాంధవులు

బెల్లంపల్లి, జనవరి 22(ప్రజాజ్యోతి)



మంచిర్యాల జిల్లా:తాండూర్ మండలంలో నేతకాని కులం పేరుతో దూషించడం పై బుధవారం రోజున తాండూర్ ఐబి ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ లో నేతకాని కుల బాంధవులు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా తాండూర్ మండల నేతకాని సంఘం మండల ప్రధాన కార్యదర్శి దాగం పాపయ్య మాట్లాడుతూ 19-01-2025 ఆదివారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ లో మా నేతకాని మండల అధ్యక్షుడు అయిన గొర్లపల్లి విజయ్ కుమార్ ని కులం పేరుతో దూషించిన సాత నాగరాజు పై కేసు నమోదు అయినది. సాత నాగరాజును వెంటనే అరెస్టు చేయాలని మా నేతకాని కుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము. సాత నాగరాజు పై చట్ట పరమైన చర్యలలో జాప్యం అయితే నేతకాని కుల సంఘం తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తూ ఇక ముందు మా నేతకాని కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషిస్తే ఊరుకునేది లేదని అన్నారు.అలాగే నేతకాని కుల సంఘం గౌరవ అధ్యక్షుడు జాడి పోషం మాట్లాడుతూ ఏమైన విబేధాలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ కులం పేరుతో దూషించడం సరికాదు అని మా నేతకాని కులసంఘం మండల అధ్యక్షుడు గోర్లపల్లి విజయ్ నీ కులం పేరుతో దూషించిన సాత నాగరాజు పై వెంటనే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అని అన్నారు.ఈ కార్యక్రమం లో తాండూర్ మండల నేతకాని మాజీ మండల అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్ , తాండూర్ మండల నేతకాని కార్యదర్శి గోమాస తిరుపతి మరియు తాండూర్ మండల నేతకాని కార్యదర్శి దుర్గం గంగారాం పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 22 (ప్రజాజ్యోతి):



ఫిబ్రవరి 7 చేలో హైదరాబాద్, వేయిగొంతులు లక్ష డప్పులు, భారీ సంస్కృతిక డప్పుల ప్రదర్శన కు పిలుపు నిచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బుధవారం మంచిర్యాల జిల్లా బెల్లం పల్లి వరకు జరిగే ర్యాలీ ని మంచిర్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ అందులో భాగంగా రామగిరి శ్రీపతి రథం తయారు చేయించి ఉద్యమం కోసం ఏర్పాటు చుసినందుకు శంకర్ వర్మ జిల్లా నాయకులు అభినందనలు తెలియజేశారు చేసారు, ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చుంచు శంకర్ వర్మ, అట్కాపురం రాయలింగు, చంద్రగిరి నరేష్, మాడుగుల మహేష్, బచ్చల రమేష్, జిలుకరా వెంకటి, కొయ్యల శేఖర్, కొయ్యల జీవన్ ఈదునూరి శరత్, శకల్, మాడుగుల రాజం, మాడుగుల మనోజ్, శివకుమార్, కొయ్యల వెంకటేష్, ఇరికిల్లా మనోజ్, మాడుగుల కిరణ్ చిట్యాల ప్రశాంత్, ఇరికిల్ల అక్షయ్ పాల్గొన్నారు.

## గిరిజన హాస్టల్ వర్కర్లకు కలెక్టర్ జివో ప్రకారం వేతనాలు చెల్లించాలి

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయ ఏవో కి వినతిపత్రం

బెల్లంపల్లి, జనవరి 22(ప్రజాజ్యోతి)



గిరిజన సంక్షేమ శాఖ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్( సీఐటీయూ ) ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయ ఏవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. జిల్లాలోని గిరిజన ఆశ్రమ సంక్షేమ పాఠశాలలు,హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వైస్, ఔట్సోర్సింగ్,పార్ట్ టైం వర్కర్లకు గత 3 నెలలుగా వేతనాలు రావడం లేదు.ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ జివో ప్రకారం వేతనాలు చెల్లించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం తెచ్చిన జివో 64 ను అమలు చేయలని చూస్తున్నారు.ఆలా అమలు జరిగితే ప్రస్తుతం ఉన్న వేతనాలు కంటే చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తారు. అదే విదంగా విద్యార్థుల సంక్షేమం చూసే అవుట్ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలకు గత 11 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. సదరు ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 3 నెలలు వేతనాలు చెల్లించాలని ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ సైతం చెల్లించడం లేదు.ఇప్పటికే పలు మార్లు జిల్లా అధికారులకు, జిల్లా కలెక్టర్ కు మరియు , ఉమ్మడి జిల్లా ప్రాజెక్టు పిఓ కి చెప్పిన ఫలితం లేదు. అందుకే ఛలో హైదరాబాద్ గిరిజన శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలియచేస్తున్నాం.ఈ ధర్నా కార్యక్రమానికి మంచిర్యాల జిల్లాలోని అన్ని రకాల వర్కర్లు మరియు ఏఎన్ఎంలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) వర్కర్స్ మరియు ఏఎన్ఎంలు రాజమణి, సుమిత్ర, భవాని, స్వప్న మహేశ్వరీ,శ్వేత,రాధ, మంధఖీని,ప్రవళిక , సుజత, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి మరిన్ని నిధులతో చర్యలు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కాగజ్ నగర్ టౌన్,జనవరి 22 (ప్రజా జ్యోతి ):**

జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీ అమృత్ 2.0 క్రింద ఎంపికైనందున మరిన్ని నిధులతో పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం సర్వే ఆఫ్ ఇండియా అధికారులు డ్రోన్ ద్వారా పట్టణాన్ని చిత్రీకరించే కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ 2.0 పథకం ద్వారా జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీలో సర్వే ఆఫ్ ఇండియా వారి సహకారంతో పట్టణ అభివృద్ధి లో భాగంగా డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీ 8 చదరపు కిలోమీటర్లు కలిగి ఉండడంతో 8 భాగాలుగా విభజించి డ్రోన్ ద్వారా చిత్రీకరించడం జరుగుతుందని, తద్వారా పట్టణ మరింత అభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకం క్రింద కాగజ్ నగర్ మున్సిపాలిటీ ఎంపిక కావడం శుభ పరిణామమని అన్నారు. సర్వే ఆఫ్ ఇండియా అధికారులు డిజిటల్ మ్యాప్ సిద్ధం చేసి అందిస్తే మాస్టర్ ప్లాన్ రూపొందించి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సేకరించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం కోసం స్థలాన్ని పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారులు



**కౌటాల , జనవరి 22 (ప్రజాజ్యోతి )**

కౌటాల : మండలంలోని కనికి గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మరియు కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారులు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ICAR(ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్) వారి ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం వారి సహకారంతో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కోసం ఈరోజు స్థల పరిశీలన చేయడం జరిగిందని, స్థల సేకరణ తర్వాత కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉద్యాన పంటలు, వ్యవసాయ పంటలు , చేపల పెంపకం మరియు పశు పోషణకై మారుమూల ప్రాంతాల రైతులకు కేవీకే ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి విజ్ఞాన కేంద్రాలు లేని జిల్లాలలో కొత్తగా కెవికే లను ఏర్పాటు చేస్తుందని, తద్వారా రైతులకు విత్తనాలు మరియు వ్యవసాయ సలహాల విషయంలో ఉపయోగంగా ఉంటుందని తెలియజేశారు. అలాగే కనికి గ్రామంలో MGNREGS కింద మంజూరైన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. కనికిలో పత్తికి నిప్పు అంటుకొని నష్టం జరిగిన విషయం తెలుసుకొని బాధితులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా.శ్రీనివాస్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, రవీంద్రనాథ్, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, శివరాం, తిరుపతి, రాజ్ కుమార్, కమలాకర్, వెంకటేష్, అశోక్, శ్రీను, వసంత్, శంకర్, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల జాబితాలో అర్హుల పేర్లు లేని పక్షంలో దరఖాస్తు సమర్పించాలి





**కాఘజ్ నగర్ రూరల్, జనవరి 22, ప్రజాజ్యోతి:**

కొమురం భీం జిల్లా కాఘజ్ నగర్ మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామసభలలో చదివే అర్హుల జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం వంజరి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 4 పథకాల జాబితాలో గల అర్హులైన వారి పేర్లను గ్రామసభలలో చదివి వినిపించడం జరుగుతుందని, జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హత గలవారు అదే గ్రామ సభలో, పంచాయితీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజా పాలన సేవ కేంద్రాలలో, కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ సభలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద రిజిస్టర్ లో నమోదు చేసినట్లయితే వాటిపై తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతామని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ సాగుకు యోగ్యం గల భూముల సంబంధిత రైతులందరికీ రైతు భరోసా వర్తింప చేయడం జరుగుతుందని, సాగుకు యోగ్యం లేని రాళ్లు, గుట్టలు, కాలనీలు, వెంచర్లు, ప్లాట్లు, భూ సేకరణ కింద తీసుకున్న భూములను జాబితా నుండి తొలగిస్తామని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు అర్హులైన వారు జాబితాలో పేర్లు రానట్లయితే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పనిచేసిన వారందరికీ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కొరకు జాబితాలో పేర్లు రాని అర్హులైన వారు దరఖాస్తు సమర్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శ్రీ రాములవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించిన బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ - అనిత దంపతులు





**కాగజ్ నగర్ టౌన్, జనవరి 22 (ప్రజాజ్యోతి ):**

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని బాలాజీ నగర్ లో గల శ్రీ త్రినేత్ర శివాలయంలో అయోధ్యలోని శ్రీ బాల రాముని ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ సీతా సమేత శ్రీ రామచంద్ర వారికి క్షీరాభిషేకం నిర్వహించి దర్శించుకున్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత దంపతులు అనంతరం శ్రీ హనుమాన్ ధ్వజ ఆరోహణ చేశారు . ఈ వేడుకల్లో పట్టణ బిజెపి అధ్యక్షులు శివ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అరుణ్ లోయ, దెబ్బటి శ్రీనివాస్, మహేష్,చేరాల శ్రీనివాస్, అశోక ఆర్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 310 వ సారి అన్నదాన కార్యక్రమం

### జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదానం






**బెల్లంపల్లి, జనవరి 22(ప్రజాజ్యోతి )**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 310 వ సారి బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 310 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, పూదరి నగేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి, రాచకొండ గోవర్ధన్ పాల్గొన్నారు.

## మట్కారాయున్ని పట్టుకున్న కాగజ్‌నగర్ పోలీసులు

### ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ మట్కా, జూదం, ఆడే వారిపై కఠిన చర్యలు సీఐ పి రాజేంద్రప్రసాద్



**కాగజ్ నగర్ టౌన్,జనవరి 22 ( ప్రజాజ్యోతి ):** ఆన్ లైన్, ఆఫ్ లైన్ మట్కా ఆడుతున్న ఓ యువకున్ని కాగజ్ నగర్ టౌన్ సీఐ పీ.రాజేంద్రప్రసాద్ మంగళవారం పట్టుకోవడం జరిగింది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తమకు అందిన పక్కా సమాచారం మేరకు కాగజ్ నగర్ పట్టణంలోని బాలాజీనగర్లో ఆకస్మిక తణిఖీలు చేపట్టగా.. పోతుల సాయికిరణ్ (తండ్రి; వేంకటేశ్) అనే యువకుడు తన ఇంటి వద్ద ఆఫ్ లైన్, ఆన్ లైన్ మట్కా ఆడుతూ పట్టుబడ్డాడు. అతని వద్ద ఉన్న మట్కా చిట్టీలు, మొబైల్ ఫోన్, కెమెరా స్టాండ్, ఒక ప్రింటర్, రూ. 5 వేల నగదును స్వాధీనపరచుకుని టౌన్ పోలీస్ స్టేషను లో కేసు నమోదు చేసినట్లు మరియు అతని ఈరోజు ఎమ్మార్వో గారి ముందు ప్రవేశపెట్టి బైండ్ ఓవర్ కూడా చేయడమైనది అని సీఐ వెల్లడించారు. కాగజ్‌నగర్ లో ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ మట్కా, జూదం, ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

## లక్ష్యం కోసం ఏకమవుతాం – ఎన్నికల సాధన కమిటీ



**మందమర్రి, జనవరి 22 ( ప్రజాజ్యోతి )**

మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహించాలని బుధవారం మార్కెట్ కేంద్రంలోని హనుమాన్ ఆలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మినహా అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాల నేతలు సమావేశంలో పాల్గొన్నాయి. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పట్టణ ప్రజలు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. పలువురి అభిప్రాయాలు తెలుసుకొని ఎన్నికల నిర్వహణ కోసం గల్లీ నుండి డిల్లీకి వెళ్లేందుకు సిద్ధం అని వెల్లడించారు. రాజ్యాంగ హక్కులు అందరి కోసం అంటూ కళ్యాణి ఖని పేరిట ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసనలు వ్యక్తం చేసి కేంద్ర మంత్రులను కలిసి మెమోరాండం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఐటియులో సభ్యులుగా చేరండి..

# కార్మిక హక్కుల కోసం ఉద్యమించండి.





### ముంజం శ్రీనివాస్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

**కాగజ్ నగర్ టౌన్,జనవరి 22 ( ప్రజా జ్యోతి ):** కార్మిక హక్కుల కోసం నిరంతరం పని చేస్తున్న సిఐటియు కార్మిక సంఘంలో సభ్యులుగా చేరండని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ జిల్లా లోని కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం రోజున కాగజ్ నగర్ పట్టణం లోని త్రిశూల్ పహాడ్ పైన కొమురం భీమ్ జిల్లా ఐకేపీ voa ల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు బుద్దు అధ్యక్షతన జరగ గా ముఖ్యఅతిథిగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడుతున్న ఏకైక కార్మిక సంఘం సిఐటియు అని దేశంలోనే అత్యధిక సభ్యత్వంతో అగ్రగామి కార్మిక సంఘంగా ముందు ఉన్నదని తెలియజేశారు.పారిశ్రామిక ప్రాంతాలలో సైతం సిఐటియు నాయకులపై మంత్రులు ,ఎంపిలు,ఎంఎల్ ఏ లు పోటీచేసిన సిఐటియు నాయకులని గెలిపిస్తున్నారని తెలియజేశారు. పఠాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు నాయకులపై గతంలో హరీష్ రావు , నాయిని నర్సింహా రెడ్డి లాంటి పెద్ద పెద్ద ప్రజా ప్రతినిధులను చిత్తు చిత్తుగా ఓడించిన చరిత్ర సీఐటీయూ ది అన్నారు. నేటికీ అంగన్వాడీ, ఆశాలు, గ్రామ పంచాయితీ, భవన నిర్మాణ , రవాణా రంగ కార్మికుల. హమాలీ. మున్సిపల్, జిల్లా లోని అనేక రంగాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది సిఐటియు అని తెలియజేశారు. కొమురం భీమ్ జిల్లాలో గిరిజన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు కోసం నిరంతరం ఉద్యమాల నిర్వహిస్తున్న ఏకైక సంఘం సిఐటియు అన్నారు. రాబోయే కాలంలో కార్మికుల హక్కుల సాధన లో సిఐటియు వేగుచుక్క లాగా నిలుస్తుంది అన్నారు. ఐకేపీ వీవోఏ లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 18 వేల రూపాయలు, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు, ఐకెపి వివో ఏ లకు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి వివో ఎ ల గురించి అసెంబ్లీలో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జె. రాజేందర్.జిల్లా కమిటీ సభ్యులుకృష్ణమాచారి. ఐకెపి వివోఏ జిల్లా ప్రధాన కార్యదర్శి రోజా కోశాధికారి ధనరాజ్, సునీత,రమ్య,పద్మ, మహేశ్వరి స్వప్న,సంతోష్,తిరుపతి, అంకన్న, మ ల్లేష్, హ నుమ ంతురావు, భ ర త్, రవీందర్ ,తదితరులు పాల్గొన్నారు

## అర్హులకే ప్రాధాన్యత – ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మందమర్రి , జనవరి 22, ( ప్రజాజ్యోతి ):**

:మందమర్రి పట్టణంలోని వివిధ వార్డులో బుధవారం జరిగిన గ్రామ సభలలో శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. మొదట ఊరు మందమర్రి మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించి అవసరమైన మరమ్మత్తు పనులు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంతింటి కలను సహకారం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. అరులైన లబ్దిదారులందరికీ ఇళ్లను మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని అన్నారు. కేసీఆర్ లక్ష 25 వేల కోట్ల రూపాయలను కాళేశ్వరం ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని, ఆ నిధులతో రాష్ట్ర ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేది అన్నారు. కేసీఆర్ తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో తమ ఆశలన్నీ నెరవేరుతాయని ప్రజలు భావిస్తే కేసీఆర్ ఓటేద్దు పోకడల వాళ్ళ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో గత ప్రభుత్వ తప్పిదాలు కనబడుతున్నాయిని అన్నారు. రైతు భరోసా కోసం చేస్తున్న ఫీల్డ్ సర్వేలో సాగుకు



యోగ్యంగాలేని భూములకు రియల్ ఎస్టేట్ వెంచర్లు, సినిమా థియేటర్లు, ఇటుక బట్టీలకు రైతు బంధు ఇచ్చారని అన్నారు. సర్వే పూర్తి అయ్యాక అసలైన లబ్ధిదారులకు ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, గుడ్ల రమేష్, గడ్డం రజిని, దుర్గం నరేష్, ఎండి జమీల్, సంఘి సదానందం, ఎండి సుకూర్, మహంతు అర్జున్, ఆకారం రమేష్, కనకం రాజు, మంకు రమేష్, సట్ల సంతోష్, మాయ తిరుపతి, మంద తిరుమల్, ఎర్ర రాజు, ఎండి పాషా, రాచర్ల గణేష్, చోటే మియా, లక్ష్మణ్ రెడ్డి, ఐలయ్య, సామ్యూల్, రాజు కిరణ్ ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**రామకృష్ణాపూర్, జనవరి 22(ప్రజాజ్యోతి ):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రామాలయం చౌరస్తాలో రెండో వార్డ్ కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాసిం సాహెబ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించాలని, ఓవర్ లోడుతో వాహనాలు నడపరాదని, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వాహనదారులు సీటు బెల్టు ధరించాలని, వాహనదారులు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.రోడ్లపై ప్రయాణం చేసే సమయంలో ప్రమాదాలు జరిగితే ఎలా స్పందించాలో అవగాహన కల్పించారు. అనంతరం కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రామకృష్ణపూర్ పట్టణంలో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని రవాణా శాఖ అధికారి సంతోష్ కుమార్ ని అడగగానే మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ని పంపించి రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రహదారి భద్రతకు సంబంధించిన కరపత్రాలు వాహదారులకు పంపిణీ చేశారు.హెల్మెట్ ధరించాలని స్టిక్కర్స్ను వాహనాలకు అంటించారు. రోడ్డు భద్రత సంబంధించి నియమ నిబంధనలను పాటిస్తామని వాహనదారులతో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాసిం సాహెబ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుల్లూరి కళ్యాణ్, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

